



# బందరు చరిత్రను తిరగరాస్తా.. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మారుస్తా

**మంత్రి కొల్లు రవీంద్ర, కొనకళ్ళ నారాయణ ధీమా..**
**మచిలీపట్నంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

మచిలీపట్నం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధికి చిరునామాగా మార్చే బాధ్యత నాదేన ని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. బుధవారం ఆయన మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.తాగునీటి పైపులైన్ హౌసింగ్ బోర్డు రింగ్ రోడ్డు నుండి కొత్త కాలనీ వరకు రూ. 28 లక్షల వ్యయంతో 800 మీటర్ల పైపులైన్ పనులకు శంకుస్థాపన. ఉల్లింగపాలెంలో డబుల్ బీమ్ రోడ్డు పనులకు ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ రావుతో కలిసి భూమి పూజ.అభివృద్ధి లక్ష్యాలు - నిధుల వివరాలుమంత్రి రవీంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాగానే నగరాన్ని గుంతలు లేని మచిలీపట్నంగా తీర్చిదిద్దామని పేర్కొన్నారు. భవిష్యత్ ప్రణాళికలను ఇలా వివరించారు అమృత్ పథకం రూ. 73 కోట్ల నిధులతో నియోజకవర్గమంతటా తాగునీరు, మురుగునీటి పారుదల (డ్రైనేజీ) పనులు పూర్తి చేస్తాం. త్వరలోనే రూ. 13 కోట్లతో డ్రైనేజీ పనులకు శ కుస్థాప న చేయ బోతున్నాం. మురుగునీటిని శుద్ధి చేసేందుకు ఏర్పాటు చేస్తాం.15వ ఆర్థిక సంఘం నిధులతో నగరాన్ని రాష్ట్రానికే ఆద ర్శంగా తీర్చిది ద్దుతాం. అధికారులను బెదిరిస్తే తొక్కి పడేస్తాంమాజీ మంత్రి పేర్ని నాని చేసిన ఆరోపణలపై కొల్లు రవీంద్ర నిప్పులు చెరిగారు. గత ఐదేళ్లు అభివృద్ధిని గాలికి వదిలేసి, ఇప్పుడు తప్పుడు విమర్శలు చేస్తున్నారు అని మండిప డ్డారు. మార్కెట్ యార్డులో వృథాగా ఉన్న ఇను ము ను పేదల ఇళ్ల నిర్మాణానికి వాడితే దొంగ తనం అంటారా? దమ్ముంటే ఆధారాలు చూ పండి. అభివృద్ధిని అడ్డుకుంటూ అధికారులను బెదిరిస్తే సహించేది లేదు, తొక్కి పడేస్తాం.

మంత్రి కొల్లు రవీంద్రముఖ్య విమర్శలు

టిడ్కో ఇళ్లు 2014-19లో కట్టిన ఇళ్లను గత ప్రభుత్వం లబ్ధిదారులకు ఇవ్వకుండా పాడు బెట్టింది. భూ కుంభకోణం కర్రగహారం లేఅ వుట్‌లో వైసీపీ నాయకులు పేదల భూములను తక్కువకు కొని, ప్రభుత్వానికి ఎక్కువ ధరకు అమ్మి జేబులు నింపుకున్నారు.సౌకర్యాల లేమి జగన్ రెడ్డి హయాంలో లేఅవుట్లలో కనీసం రోడ్లు, తాగునీరు ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యన్నారాయణ, మోటమర్రి బాబాప్రసాద్, గొర్రెపాటి గోపీచంద్, లోగిశెట్టి స్వామి తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# మచిలీపట్నంలో మోక్షధామంగా స్మశాన వాటికల అభివృద్ధి



**దాతల సహకారంతో రూ. కోటి వ్యయంతో పనులు**
**సుడిగాలి పర్యటనలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ వెల్లడి**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

మచిలీపట్నం నగరంలోని స్మశాన వాటికలను దాతల సహకారంతో అన్ని వసతులతో అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. బుధవారం నగరంలో ఆయన సుడిగాలి పర్యటన చేపట్టారు. ఇందులో భాగంగా ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుతో కలిసి 50వ డివిజన్ లోని మోక్షధామం స్మశాన వాటికను సందర్శించి, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.రూ. 1 కోటి వ్యయం దాతల నుంచి సేకరించిన కోటి రూపాయల నిధులతో స్మశాన వాటికలో భవన నిర్మాణాలు, మౌలిక సదుపాయాల కల్పన జరుగుతోంది. సుమారు 16 ఎకరాల విస్తీర్ణంలో ఈ స్మశాన వాటికను అత్యంత సుశోభితంగా తీర్చిదిద్దుతున్నట్లు మంత్రి వివరించారు. నిర్మాణంలో ఉన్న భవనాలను పరిశీలించిన మంత్రి, పనుల్లో నాణ్యత పాటించాలని మరియు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచనలు ఇచ్చారు.గత కోవిడ్ సమయంలో వసతులు లేక ప్రజలు పడిన ఇబ్బందులను మేము మర్చిపోలేదు. అటువంటి పరిస్థితులు మళ్ళీ రాకూడదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి నగరం నలుమూలలా ఉన్న స్మశాన వాటికలను అభివృద్ధి చేస్తామని మంత్రి కొల్లు రవీంద్రదాతల ముందుకు రావడం అభినందనీయం అని అన్నారునగరంలోని ఇతర ప్రాంతాల్లో ఉన్న స్మశాన వాటికల అభివృద్ధికి కూడా అనేకమంది దాతలు ముందుకు వస్తున్నారని, అందరి సహకారంతో నగరాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. అంతకుముందు ఆయన ఒకటో డివిజన్‌లో నూతన రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని, టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ స్వామి, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, ఒకటో డివిజన్ ఇంచార్జ్ బత్తిన దాస్, నాగరాజు, ఇతర మున్సిపల్ అధికారులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్యానికి భరోసా






**మచిలీపట్నంలో వెంకట్రామ హాస్పిటల్స్ ప్రారంభం**
**ప్రజా సేవలో పునీతమైన కుటుంబం నుండి మరో ముందడుగు..**
**తక్కువ ఖర్చుతో కార్పొరేట్ స్థాయి వైద్యం**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

కృష్ణాజిల్లా కేంద్రం మచిలీపట్నంలో వైద్య సేవల రంగంలో సరికొత్త అధ్యాయం మొదలైంది. సేవే పరమావధిగా దశాబ్దాలుగా ప్రజల గుండెల్లో నిలిచిన చిన్నపురం డాక్టర్ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న డాక్టర్ రాళ్లపల్లి రాంప్రసాద్, డాక్టర్ వినీషా దంపతులు తమ సేవలను మరింత విస్తృతం చేస్తూ.. నేడు ఘనంగా *వెంకట్రామ హాస్పిటల్స్ (చిన్నపిల్లల విభాగం)*ను ప్రారంభించారు. నాడు తండ్రి.. నేడు తనయుడు మరువలేని సేవా వారసత్వంమచిలీపట్నం ప్రజలకు పరిచయం అక్కర్లేని పేరు చిన్నపురం డాక్టర్ (డాక్టర్ రాంప్రసాద్ తండ్రి). కరోనా వంటి విపత్కర కాలంలో సైతం ప్రాణాలకు తెగించి, అతి తక్కువ ఫీజుతో సామాన్యులకు అండగా నిలిచిన ఆ మహనీయుడి బాటలోనే ఆయన కుమారుడు రాంప్రసాద్, కోడలు వినీషా నడుస్తున్నారు. అతి తక్కువ కాలంలోనే స్త్రీ సంరక్షణ మరియు ప్రసూతి వైద్య నిపుణురాలిగా డాక్టర్ వినీషా మహిళల నమ్మకాన్ని చూరగొనగా, నేడు వారి కుటుంబం నుండి చిన్నారుల కోసం అత్యాధునిక ఆసుపత్రి అందుబాటులోకి రావడం విశేషంప్రముఖ నిపుణుల పర్యవేక్షణలో మెరుగైన చికిత్సప్రముఖ శిశువైద్య నిపుణులు డాక్టర్ సి. జస్వంత్ (ఎం.బి.బి.ఎస్, ఎం.డి - పీడియాట్రిక్స్, నియోనాటల్ ఐ.సి.యు ఫెలోషిప్) పర్యవేక్షణలో ఈ ఆసుపత్రి నడవనుంది. నవజాత శిశువుల సంరక్షణ విభాగం (ఎన్.ఐ.సి.యు)లో ప్రత్యేక శిక్షణ పొందిన వీరు, అప్పుడే పుట్టిన పసికందుల నుండి 18 ఏళ్ల వయస్సు గల కిశోర ప్రాయం వరకు అందరికీ సంపూర్ణ వైద్యం అందించనున్నారు.అందుబాటులో ఉన్న ప్రత్యేక సేవలుశపిల్లల్లో వచ్చే ఆయాసం, ఉబ్బసం మరియు ఫిట్స్ వంటి వ్యాధులకు శాశ్వత పరిష్కారం. పసిబిడ్డల్లో వచ్చే కామెర్లు (జాండీస్) మరియు ఇతర సున్నితమైన ఆరోగ్య సమస్యలకు ప్రత్యేక చికిత్స. ఆస్తమాతో బాధపడే చిన్నారుల కోసం అధునాతన వైద్య సదుపాయం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పిల్లల ఎదుగుదలకు అవసరమైన అన్ని రకాల టీకాలు వేయబడును. అత్యవసర సేవలు అత్యవసర సమయాల్లో చిన్నారుల ప్రాణాలు కాపాడటంలో నిష్ణాతులైన వైద్య బృందం నిరంతరం అందుబాటులో ఉంటుంది.విశ్వసనీయతకు మారుపేరుగా.. అప్పుడే పుట్టిన పసికందుల నుండి 18 ఏళ్ల వయస్సు వరకు, అందరికీ ఒకే చోట సంపూర్ణ ఆరోగ్య భరోసా కల్పిస్తోంది మన వెంకట్రామ హాస్పిటల్స్మచిలీపట్నం మరియు చుట్టుపక్కల మండలాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి యాజమాన్యం కోరింది. మీ బిడ్డల ఉజ్వల భవిష్యత్తు కోసం, వారి ఆరోగ్య బాధ్యతను నమ్మకమైన నిపుణులకు అప్పగించండి. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

**ట్రస్ట్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం, వృద్ధుల వినికిడి యంత్రాల పంపిణీ**
**కార్యక్రమంలో యువ నేత సామినేని వెంకట కృష్ణ ప్రసాద్**



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని సేవారంగంలో ట్రస్ట్ చేస్తున్న సేవలు ఎందరికో చేయూతను అందిస్తున్నాయని జనసేన పార్టీ యువ నేత వార్డ్ కౌన్సిల్ సభ్యులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పి-ఫోర్ కార్యక్రమం భాగంగా రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులు, నిరుపేద వయోవృద్ధులకు పౌష్టికాహారం మరియు వైద్య సహాయం అందించారు. మొత్తం రూ.25000 విలువైన సహాయాన్ని ట్రస్ట్ కార్యాలయంలో బుదవారం నిర్వహించిన కార్యక్రమంలో జనసేన పార్టీ యువనాయకులు, వార్డ్ కౌన్సిలర్ సామినేని ప్రసాద్ బాబు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సేవలను ఆయన కొనియాడారు. కొన్ని దశాబ్దాలుగా ట్రస్ట్ చేస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు.శ్రీ స్వామి రామానంద సరస్వతి ఆశీస్సులతో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు రూ.10,000 విలువైన పౌష్టికాహారం పంపిణీ చేశారు. అదనంగా, గుండె రంధ్రంతో బాధపడుతున్న జగ్గయ్యపేటకు చెందిన 10 ఏళ్ల చిన్నారి ప్రీతంకు గతంలో రూ.12,000 ఆర్థిక సహాయం అందించగా, ప్రస్తుతం నెలవారీ మందుల కోసం రూ.1,500 సహాయం చేశారు. అలాగే ఇద్దరు వయోవృద్ధులకు రూ.18,000 విలువ చేసే వినికిడి యంత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ నిర్వహణ కమిటీ సభ్యులు, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి-ఫోర్ కార్యక్రమానికి తమ ట్రస్ట్ భాగస్వామ్యం అవుతూ పౌష్టికాహార లోపం తగ్గించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమానికి దేసు రామచంద్ర సహకరించగా, ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ కొలగాని రాము, శ్రేయస్సు సిబ్బంది లక్ష్మి, ట్రస్ట్ ప్రతినిధి సిహెచ్ కోటేశ్వరరావు, ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.



# 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన తపోవన్ విద్యార్థులను సత్కరించిన సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

జగ్గయ్యపేట పట్టణంలోని తపోవన్ విద్యాలయంలో 2025-26 విద్యాసంవత్సరానికి గాను 10వ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు బుధవారం ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ను మర్యాదపూర్వకంగా కలిశారు._ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థినులు: వి. గోపిక సాహితి – 595/600, బి. వర్షిత – 594/600, వి. జాత్విక – 592/600, సి. హెచ్. సాహితి – 585/600, కె. అమృత – 584/600, యస్. కె. అర్షియా తబసుమ్ – 582/600 వారిని అభినందిస్తూ, సత్కరించి భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉదయభానుఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తపోవన్ విద్యాలయం డైరెక్టర్ మందడపు రాధాకృష్ణ , ప్రిన్సిపాల్ & కరెస్పాండెంట్ మందడపు సుధీర్ , పెనుగంచిప్రోలు మాజీ ఎంపీపీ గుడపాటి శ్రీనివాసరావు ,అలాగే పెనుగంచిప్రోలు బ్రాంచ్ ప్రిన్సిపాల్ గుమ్మడపు శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్‌లో కృష్ణా జిల్లా బెస్ట్.. పదవ తరగతిలో స్టేట్ ఫస్ట్ హాసిని

**కృష్ణా జిల్లా విద్యార్థుల అపూర్వ ప్రతిభ**
**మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా ఘన సత్కారం**



మచిలీపట్నం /ప్రజాభూమి ప్రతినిధి

ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ మరియు పదవ తరగతి ఫలితాల్లో కృష్ణా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో సత్తా చాటారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో ఉంటూ చదువుకున్న విద్యార్థులు సాధించిన అద్భుత విజయాలను పురస్కరించుకుని బుధవారం మచిలీపట్నంలో ప్రత్యేక అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గనుల, భూగర్భ మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రతిభావంతులైన విద్యార్థులను ఘనంగా సన్మానించారు.రాష్ట్ర స్థాయిలో జిల్లా రికార్డులుఇంటర్‌లో నంబర్ 1 రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహాల ఫలితాల్లో కృష్ణా జిల్లా ప్రథమ స్థానం కైవసం చేసుకుంది.పదవ తరగతిలో టాప్-3 ఎస్ఎస్సీ ఫలితాల్లో జిల్లా రాష్ట్ర స్థాయిలో మూడవ స్థానాన్ని దక్కించుకుంది.ప్రభుత్వ విద్యార్థిని ప్రభంజనంనాగాయలంక బాలికల వసతి గృహానికి చెందిన పోనుగుమాటి హాసిని పదవ తరగతిలో 591/600 మార్కులు సాధించి, రాష్ట్ర స్థాయిలోనే ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా గర్వపడేలా చేసింది. ఈ సందర్భంగా మంత్రి హాసినిని ప్రత్యేకంగా అభినందించి జ్ఞాపికను అందజేశారు.17 హాస్టళ్లలో 100 శాతం ఉత్తీర్ణతజిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని 22 వసతి గృహాలకు గాను, ఏకంగా 17 హాస్టళ్లు వంద శాతం ఫలితాలను సాధించడం విశేషం.

మొత్తం 144 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 135 మంది (94 శాతం) ఉత్తీర్ణులయ్యారు. వీరిలో 19 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి సత్తా చాటారు.కార్యక్రమంలో భాగంగా ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించిన మొదటి ఐదుగురు (టాప్-5) విద్యార్థులను, పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన టాప్-10 విద్యార్థులను మంత్రి కొల్లు రవీంద్ర సన్మానించారు. విద్యార్థుల వెనుక ఉండి ప్రోత్సహించిన అధికారులు, ఉపాధ్యాయులను ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ ఎస్.కె. షాహిద్ బాబు అభినందించారు.

# ప్రభుత్వ విద్యార్థులకు కలెక్టర్ విందు గౌరవం

**క్యాంపు కార్యాలయంలో టెన్త్, ఇంటర్ టాపర్లకు వినూత్నంగా అభినందన సభ**
**క్రమశిక్షణ, పట్టుదలతోనే ఉన్నత శిఖరాలకు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**
**రాష్ట్రంలోనే తొలిసారి.. విద్యార్థులతో కలిసి డిన్నర్ చేసిన కలెక్టర్**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, పట్టుదల, వ్యక్తిత్వ వికాసం వంటి అలవాట్లను అలవర్చుకుంటేనే జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకోగలరని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉద్బోధించారు. మంగళవారం రాత్రి జిల్లా కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతూ ఇటీవలి ఫలితాల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన 56 మంది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు మునుపెన్నడూ లేని విధంగా వినూత్నంగా డిన్నర్ విత్ కలెక్టర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారిలో స్ఫూర్తిని నింపారు.పుస్తక పఠనం.. భవిష్యత్తుకు మార్గంఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పాఠ్య పుస్తకాలను కేవలం పరీక్షల కోసమే కాకుండా, భవిష్యత్తులో పోటీ పరీక్షలకు ఉపయోగపడేలా క్షుణ్ణంగా చదవాలని తన సొంత అనుభవాలను వివరించారు. ప్రస్తుత ప్రపంచంలో ఆంగ్ల భాషపై పట్టు సాధించడం అత్యవసరమని సూచించారు.ఉద్యోగాల కోసం కాదు.. ఇచ్చే స్థాయికి ఎదగాలిప్రతిభావంతులైన విద్యార్థులు కేవలం డాక్టర్లుగానో, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగానో స్థిరపడిపోకూడదు. పదిమందికి ఉపాధి కల్పించే ఆసుపత్రులు, సాఫ్ట్‌వేర్ కంపెనీలు స్థాపించే స్థాయికి ఎదగాలి అని ఆయన ఆకాంక్షించారు. నేటి కాలంలో అందుబాటులో ఉన్న చాట్ జీపీటీ, వాట్సాప్ వంటి సాంకేతితను స్మార్ట్‌గా వాడుకోవాలని, కానీ మొబైల్ ఫోన్లకు బానిసలై మేధో సామర్థ్యాన్ని త గ్గించుకోవ ద్దని హెచ ్చరించారు. ముఖ్యంగా యుక్త వయసులో ఆకర్షణలకు లోనై పక్కదారి పట్టకుండా లక్ష్యం దిశగా సాగాలన్నారు.రాష్ట్రంలోనే తొలి ప్రయోగం డీఈఓ సుబ్బారావుజిల్లా విద్యాశాఖాధికారి సుబ్బారావు మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే తొలిసారిగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం గర్వకారణమన్నారు. కలెక్టర్ కృషితోనే పదవ తరగతి ఫలితాల్లో జిల్లా 75% నుండి 80% ఉత్తీర్ణత సాధించి పదవ స్థానంలో నిలిచిందన్నారు. అలాగే 1852 మంది విద్యా వాలంటీర్ల నియామకంతో ప్రభుత్వ విద్యలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు.ఘనంగా సత్కారం - పుస్తకాల బహుకరణ అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ మరియు శిక్షణ కలెక్టర్ నమ్రత అగర్వాల్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. విద్యా ర్థులకు ప్రశంసా పత్రాలతో పాటు మనసును జయించండి నాకు ఉంది ఒక కల వంటి ప్రేరణాత్మక పుస్తకాలను బహుకరించారు.ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ నమ్రత అగర్వాల్, డీఈఓ యు.వి. సుబ్బారావు, ఎస్సీ సంక్షేమ అధికారి షాహిద్ బాబు, బీసీ సంక్షేమ అధికారి రమేష్, డీటీడబ్ల్యూఓ ఫణి ధూర్జటి, ఆర్డీఓ సాంబశివరావు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# అల్లుడి అక్రమ బాగోతం.. మామ బడిత పూజ



**ఓణీల ఫంక్షన్‌లో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న మామ**
**సాఫ్ట్ వేర్ అల్లుడి అసలు స్వరూపం బయట పడటంతో ఉద్రిక్తత**
**మచిలీపట్నం గోల్డెన్ ఫంక్షన్ హాల్‌లో హైడ్రామా**
**పోలీసుల రంగప్రవేశం.. అల్లుడు పరారీ**

మచిలీపట్నం /క్రైమ్ ప్రజాభూమి ప్రతినిధి

నమ్మి కూతురిని ఇస్తే.. ఆ నమ్మకాన్ని వమ్ము చేస్తూ మరో మహిళతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్న ఓ సాఫ్ట్‌వేర్ అల్లుడి బాగోతాన్ని అతని మామ రట్టు చేశారు. మచిలీపట్నంలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్ సాక్షిగా జరిగిన ఈ హైడ్రామా స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఒక పక్క తన భార్యకు (మామ కూతురికి) అన్యాయం చేస్తూ, మరోపక్క ప్రియురాలి కూతురికి ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్న అల్లుడికి మామ బడిత పూజ చేయడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.సాఫ్ట్‌వేర్ అని నమ్మితే.. అసలు రంగు బయట పడింది.బాధిత మామ వృత్తిరీత్యా డాక్టర్. తన కూతురిని సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అయిన అల్లుడికి ఇచ్చి అంగరంగ వైభవంగా వివాహం జరిపించారు. అయితే, పెళ్లయిన కొంతకాలానికే అల్లుడి ప్రవర్తనలో మార్పు వచ్చింది. భార్యను నిర్లక్ష్యం చేస్తూ మరో మహిళతో అక్రమ సంబంధాన్ని కొనసాగిస్తున్నాడనే విషయం మామ దృష్టికి వచ్చింది. ఈ విషయాన్ని తన కూతురికి తెలియకుండా, పద్ధతిగా పరిష్కరించాలని ఆయన అల్లుడిని గమనిస్తూ వచ్చారు.

ఓణీల ఫంక్షన్‌లో ఊహించని ఎంట్రీ

ప్రియురాలి కూతురికి మచిలీపట్నంలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఓణీల వేడుకను అల్లుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నాడనే సమాచారం మామకు అందింది. దీంతో ఆగ్రహంతో అక్కడికి చేరుకున్న మామ.. వేడుక జరుగుతుండగానే అల్లుడిని అడ్డగించారు. నా కూతురి జీవితాన్ని నాశనం చేసి, ఇక్కడ వేరే మహిళతో వేడుకలు జరుపుకుంటావా? అంటూ నిలదీశారు. తన కూతురికి జరిగిన అన్యాయాన్ని తలుచుకుంటూ ఆవేదనతో అల్లుడి కాళ్లు పట్టుకుని న్యాయం చేయమని అడగడం అక్కడి వారిని కలిచివేసింది.

సీన్‌లోకి మీడియా, పోలీసులు.. అల్లుడు పరారీ

ఈ గొడవతో ఫంక్షన్ హాల్‌లో ఉన్నవారంతా షాక్‌కు గురయ్యారు. విషయం తెలుసుకున్న మీడియా ప్రతినిధులు, పోలీసులు అక్కడికి చేరుకోవడంతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. తన బాగోతం బయటపడటం, పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో అల్లుడు అక్కడి నుండి పరారయ్యాడు. ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నారు.మొత్తానికి, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ముసుగులో అక్రమ సంబంధం కొనసాగిస్తున్న అల్లుడి బాగోతం బట్టబయలు కావడంతో మచిలీపట్నంలో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది.

